# చర్మంతో శ్వాసక్రియ జరిపేవి.. శూకాలతో చలనం చెందేవి

పోటీ పరీక్షల ప్రత్యేకం

## బయాలజీ

**జంతువుల వర్గీకరణ**

| అకశేరుకాలు | సకశేరుకాలు |
|---|---|
| వర్గాలు | విభాగాలు |
| ఎ. ప్రోటోజువా | ఎ. చేపలు |
| బి. పొరిఫెరా | బి. ఉభయచరాలు |
| సి. సిలెంటరేటా | సి. సరీసృపాలు |
| డి. ప్లాటిహెల్మెంథిస్ | డి. పక్షులు |
| ఇ. నిమాటి హెల్మెంథిస్ | ఇ. క్షీరదాలు |
| ఎఫ్. అనెలిడా | |
| జి. ఆర్థ్రోపొడా | |
| హెచ్. మొలస్కా | |
| ఐ. ఇఖైనోడర్మేటా | |



**అకశేరుకాలు**

+ వీటిలో 'వెన్నెముక' ఉండదు. వీటిని 9 వర్గాలుగా విభజిస్తారు.

**1. ప్రోటోజోవా**

+ proto= మొదటి; Zoa = జంతువులు
+ వీటి అధ్యయనం 'ప్రోటోజువాలజీ'
+ జంతు రాజ్యంలో మొదటి, ప్రాచీన, సరళ ఏకకణ జీవులు

**ఉదా:** అమీబా, యూగ్లీనా, పారామీషియం, ప్లాస్మోడియం

+ అమీబాను 'ప్రోటియస్ యానిమల్ క్యూల్' అంటారు.
+ యూగ్లీనా జంతు లక్షణాలు, మొక్కల లక్షణాలు కలిగి ఉండటం వల్ల జంతువులకు, మొక్కలకు వారధి

**నోట్ :** జీవులకు, నిర్జీవులకు వారధి- వైరస్, మెదడు, శరీరభాగాలకు వారధి- వెన్నుపాము

+ పారామీషయం slipper ఆకారంలో ఉండటం వల్ల slipper animalcule అంటారు.
+ ఈజిప్టులోని పిరమిడ్స్ పొరామినిఫెరా అనే జీవుల అస్థిపంజరాలతో ($Caco_3$) నిర్మితం.

**2. పొరిఫెరా:**

+ (pore= రంధ్రం, fera= కలిగి ఉండటం)
+ వీటి అధ్యయనం ''పొరాజువాలజీ''
+ అతి చిన్న వర్గం
+ ఇవి మొదటి బహుకణజీవులు
+ వీటి శరీరంపై అనేక రంధ్రాలు ఉండి లోపలి భాగంలో కలిసి కాలువ వంటి కుల్యా వ్యవస్థను ఏర్పరుస్తుంది. ఇది ఆహార సేకరణ, శ్వాస, విసర్జన క్రియలో పాల్గొంటుంది.
+ శరీరం $Caco_3$తో కాని, Siతో కాని ఏర్పడుతుంది.
+ ఎక్కువగా నీటిలో ఏదైనా ఆధారానికి అంటి పెట్టుకొని నివసిస్తుంది. దీన్నే స్థానబద్ధ జీవనం అంటారు.
+ ఈ సమూహంలో స్పంజికలను చేర్చారు.

**ఉదా:** ఎ. యూస్పాంజియా

బి. **యూప్లెక్టిల్లా:** దీన్ని జపాన్‌లో పెళ్లి జంటలకు కానుకగా ఇస్తారు.

సి. **క్లయోనా:** చిప్పలకు రంధ్రం చేయవచ్చు.

డి. **కాలినా:** మృతుని వేలు

+ డిస్కోడెర్మియా డిసోల్యూటా (కరేబియా) నుంచి డిస్కో డెర్మోలైడ్ అనే కీమోథెరపీలో ఉపయోగించే పదార్థం లభిస్తుంది.

**3. సిలెంటరేటా (నిడేరియా)**

+ వీటి అధ్యయనం- నిడేరియాలజి
+ వీటి మధ్యభాగంలో ఉండే ఖాళీ కుహరాన్ని 'సిలెంటిరాన్' అంటారు.
+ ఇవి కణజాల స్థాయి వరకు అభివృద్ధి చెందాయి.
+ ఇవి ఎక్కువగా నీటిలో నివసిస్తాయి.
+ వీటి చర్మంలో ఇతర జీవుల నుంచి రక్షించుకోవడానికి తోడ్పడే ప్రత్యేక కణాలను 'దంశకణాలు'అంటారు

**ఉదా:** ఎ. హైడ్రా

బి. అరీలియా (జెల్లీ ఫిష్)

సి. Sea fan (సముద్ర విసనకర్ర)

డి. Sea pen

ఇ. Corals (ప్రవాళాలు/పగడాలు)

Corals: వీటి శరీరం $Caco_3$తో ఏర్పడటం వల్ల ఎక్కువగా ఆభరణాల తయారీలో ఉపయోగిస్తారు.

+ ఇవి ఉష్ణమండల సముద్రాల్లో (21 డిగ్రీల సెంటీగ్రేడ్) వద్ద ఎక్కువగా పెరుగుతాయి. చీకటి, చల్లని, లోతైన ప్రాంతాల్లో ఏర్పడవు.
+ దేశంలో ఎక్కువ సంఖ్యలో లక్ష్యద్వీప్‌లో, అధిక వైవిధ్యం గల ప్రవాళాలు నికోబార్ దీవుల్లో ఉన్నాయి.
+ ప్రపంచంలో అధిక వైవిధ్యం గల ప్రవాళాలు ఉన్న ప్రదేశం: పసిఫిక్ మహాసముద్రంలోని ఫిజీ దీవులు.
+ అనేక ప్రవాళాల అస్థిపంజరాలు కలిసి ఏర్పడిన దిబ్బను ప్రవాళా రోధం/పగడపు దీవి (Coral reef) అంటారు.
+ అతి పెద్ద, పొడవైన ప్రవాలావరోధం : (ఆస్ట్రేలియా)10 మైళ్ల వరకు విస్తరించింది.
+ ఫ్రింజింగ్ రీఫ్‌లు- సముద్ర తీరం నుంచి 1/4 మైళ్ల దూరంలో ఏర్పడుతుంది.
+ ఎటాల్/లాగూన్: సువాదివా (మాల్దీవులు)
+ కోరాలియం రుబ్రం (రెడ్ కోరెల్) - ఎరుపు పగడాలు లభిస్తాయి.
+ ట్యూబిఫెరాను మందుల తయారీలో వాడతారు.

**4. ప్లాటీ హెల్మింథిస్**

+ (ప్లాట్= బల్లపరుపు, హెల్మెంథ్స్= పురుగులు)
+ దీనిలో ఎక్కువగా పరాన్నజీవులను చేర్చారు. అంటే ఇతర జీవులపై ఆధారపడి వాటికి వ్యాధులను కలిగించే జీవులు.
+ ఇవి మొదటి అవయవ స్థాయి జంతువులు
+ వీటిలో జ్వాలా కణాలు విసర్జనకు ఉపయోగపడతాయి.

**ఉదా:** టీనియా సోలియం

+ దీనిలోని స్వేచ్ఛా జీవి- ప్లనేరియా
+ ఒక పరాన్నజీవి లోపల ఉన్నప్పుడు అది అటువంటి మరోదాన్ని లోనికి రాకుండా నిరోధించడాన్ని ప్రస్తారణ అంటారు.

**5. నిమాటి హెల్మింథిస్ (నిమాట్ = గుండ్రం, దారం)**

+ వీటిని గుండ్రని దారపు పురుగులు అంటారు.
+ దీనిలో అన్ని జీవులు పరాన్న జీవులే.

**ఉదా:** అస్కారిస్ (ఏలిక పాము)

+ ఉకరేరియా (ఫైలేరియా పురుగు)- దీని డింభకం పేరు మైక్రోఫైలేరియా
+ పై రెండు హెల్మెంథిస్‌ల అధ్యయనం: హెల్మెంథాలజీ.

**6. అనెలిడా (అనెల్స్= వలయాలు)**

+ వీటి శరీరం వలయాలు (లేదా) ఖండితాలతో పేర్చి ఉంటాయి.
+ నిజ శరీర కుహరం అభివృద్ధి జరిగింది.
+ చర్మం ద్వారా శ్వాసక్రియ, వృక్కాల ద్వారా విసర్జన క్రియ జరుగుతుంది
+ శూకాలు అనే ప్రత్యేక నిర్మాణాల ద్వారా చలనం జరుగుతుంది

**ఉదా:**వానపాము, జలగ, అఫ్రోడైట్, పలాలో పురుగు

**ఎ) వానపాము**

+ వీటి పెంపకం: వర్మీ కల్చర్
+ వీటితో తయారు చేసిన ఎరువు : వర్మీ కంపోస్ట్
+ ఇవి నేలలో బొరియలు చేసి మొక్కల పెరుగుదలలో తోడ్పడుతాయి. యూరియాను విసర్జించి నేలను సారవంతం చేస్తుంది. కాబట్టి రైతు నేస్తం అంటారు.

**నోట్:** వీటిని 'గౌట్' వ్యాధి చికిత్సలో వాడతారు.

+ న్యూజిలాండ్‌లోని మోరి తెగవారు వీటిని ఆహారంగా తీసుకుంటారు.

**బి. జలగ**

+ భారతదేశపు పశువుల జలగ: హిరుడినేరియా
+ ఇవి రక్తాన్ని ఆహారంగా తీసుకొంటాయి
+ వైద్య రంగంలో వీటిని ఉపయోగించి చెడు రక్తాన్ని తీసివేసే ప్రక్రియను 'ఫ్లిబోటమి' అంటారు
+ ఇది జీవి రక్తం గడ్డకట్టకుండా 'హిరుడిన్' అనే పెప్టైడ్ స్రావాన్ని విడుదల చేస్తుంది.

**సి. అఫ్రోడైట్:** దీన్ని సముద్రపు ఎలుక అంటారు.

**డి. పలాలో పురుగు**

+ ఇది జీవ నందీప్తిని ప్రదర్శిస్తుంది. అంటే చల్లని కాంతిని బయటకు వెదజల్లుతుంది.

**7. ఆర్థ్రోపోడా**

+ దీనిలో అతుకులు కలిగిన కాళ్లు గల జీవులను చేర్చారు.
+ ఇది జంతు సామ్రాజ్యంలో అతి పెద్ద వర్గం
+ దీనిలో కీటకాలు, క్రస్టేషియా, అరాక్నిడా అనే విభాగాలను చేర్చారు.

**కీటకాలు**

+ ఇవి జంతు సామ్రాజ్యంలో అతి పెద్ద విభాగం.
+ ఇవి ప్రపంచమంతా విస్తరించి ఉంటాయి.
+ వీటి అధ్యయనం - ఎంటమాలజీ
+ అతిపెద్ద కీటకం- ఆఫ్రికా చీమ
+ వీటిలో 3 జతల కాళ్లు, 2 జతల రెక్కలు ఉంటాయి.
+ విసర్జక అవయవాలు- మాల్ఫీజియన్ నాళికలు
+ శ్వాస అవయవాలు- వాయునాళాలు
+ నేత్రాలు-'' సంయుక్త నేత్రాలు''
+ వీటిలో బొద్దింక, ఈగ, దోమ, సీతాకోకచిలుక, పట్టుపురుగులు, తేనెటీగలు, మాత్స్, లక్కపురుగు, డ్రోసోఫిలా, చీమలు, నల్లి, పేనును చేర్చారు.

| జీవి | లార్వా |
|---|---|
| ఈగ (మాస్కా) | మగట్ |
| దోమ | రిగ్లర్ |
| దోమ ప్యూపా | టంబ్లర్ |
| పట్టుపురుగు | కాటర్ పిల్లర్ |
| తేనెటీగ | గ్రబ్ |
| **ముఖ భాగాలు** | **ఉదాహరణలు** |
| కొరికి నమిలేవి | బొద్దింక, చీమ, పట్టుపురుగు |
| చూషక రకం | ఈగ |
| గుచ్చి పీల్చేవి | లక్క, దోమ, నల్లి, పేను |
| సైఫనింగ్ | తుమ్మెద, సీతాకోకచిలుక |

ఎ. **బొద్దింక :** వర్ణరహిత రక్తం కలదు (హీమోసీల్)

బి. **ఈగ :** లార్వా మాగట్

సి. **సీతాకోకచిలుక :** వీటి అధ్యయనం లెపిడాప్టెరాలజి.

+ వీటి ఆహారం : మకరంధం (తేనె)

డి. **డ్రోసోఫిలా :** దీన్ని ఎక్కువగా జన్యుశాస్త్ర ప్రయోగాల్లో ఉపయోగిస్తారు.

+ దీనినే సిండ్రెల్లా ఆఫ్ జెనెటిక్స్ అంటారు.



**ఇ. పట్టుపురుగు**

+ దీని పేరు 'బాంబిక్స్ మోరి. ఇది ఒక మాత్
+ లెపిడాప్టెరా సమూహపు జీవి
+ వీటి పెంపకం- సెరీకల్చర్
+ ఇవి తినే ఆహారం- మల్బరీ ఆకులు
+ పట్టు దారం తీసే దశ - ప్యూపా (కోశస్థ దశ)
+ పట్టుదారం తీసే ప్రక్రియ- రీలింగ్
+ పట్టులోని ప్రొటీన్స్- ఫైబ్రోయిన్, సిరిసిన్

**పట్టు ఉపయోగాలు**

+ వస్త్రాల తయారీ, గాయాలను కుట్టడం
+ దేశంలో నాలుగు రకాల పట్టు ఉంది
  1. మల్బరీ (నాణ్యమైనది) 2. ఈరీ
  3. ముంగా 4. టస్సార్
+ కృత్రిమ పట్టు అని రేయాన్‌ను పిలుస్తారు.
+ ఇది మొక్కల్లోని సెల్యులోజ్‌ను వేడి చేసి 'విస్కోజ్' అనే పదార్థంగా మార్చి దాని నుంచి రేయాన్ సేకరిస్తారు.

**ఎఫ్ : తేనెటీగ**

+ దీని పెంపకం- ఎపీకల్చర్
+ ఇవి సంఘ జీవనానికి మంచి ఉదాహరణ

**ఈ జీవనంలో ఉండే ఈగలు**

1. రాణీ ఈగ : 1 గుడ్లు పెడుతుంది
2. మగ/ డ్రోన్స్ : 200-300 (రాణితో లైంగిక సంపర్కంలో పాల్గొంటాయి)
3. కూలీ ఈగలు : 40,000-50,000 వరకు (గుడ్లను పొదగడం, తేనెపట్టు & పిల్ల జీవుల రక్షణ మకరంధ సేకరణ)

+ ఇవి తోక సహాయంతో చేసే నృత్యాన్ని 'టెయిల్ వాగ్లింగ్ డాన్స్' అంటారు. ఇది ప్రత్యుత్పత్తి కోసం చేసే డాన్స్ దీనిపై పరిశోధన చేసి నోబెల్ ప్రైజ్ (1973) పొందినవాడు- వాన్‌ఫ్రిష్
+ వీటి నుంచి ఉత్పత్తి చేసిన తేనె సహజ రక్తశుద్ధి కారిణిగా, యాంటీసెప్టిక్‌గా పనిచేస్తుంది.
+ తేనె తీయగా మిగిలిన మైనం నుంచి షూపాలిష్, క్యాండిల్స్, పెయింట్స్, కాస్మోటిక్స్ తయారు చేస్తారు.

**ముఖ్యమైన తేనెటీగలు**

1. ఎపిస్ మెల్లిఫెరా- యూరోపియన్ తేనెటీగ
2. ఎపిస్ ఇండికా- ఇండియన్ తేనెటీగ
3. ఎపిస్ డార్సేటా - వన్య / రాక్ తేనెటీగ

**పార్థినోజెనిసిస్/(అనిషేక జననం)**

+ మూగజీవులు ప్రత్యక్షంగా ఫలదీకరణం చెందకుండా ఏర్పడడాన్ని పార్థినోజెనిసిస్ అంటారు.
+ ఇది తేనెటీగలు, చీమలు, కందిరీగలలో కనబడే ప్రత్యుత్పత్తి విధానం
+ ఫలదీకరణం చెందని అండాలు పురుష జీవులుగా, ఫలదీకరణం చెందిన అండాలు స్త్రీ జీవులుగా మారుతాయి.

**జి. లక్క పురుగు**

+ పెంపకాన్ని లాక్ కల్చర్ అంటారు. దీని పేరు లాక్సిఫర్ లక్కా/ కెర్రీయాలాక్
+ దీని ఆహారం- తుమ్మ, బేర్, రావి ఆకులు
+ చెట్లపై ఉత్పత్తి చేసి లక్కను వేడి చేసి శుద్ధి చేసిన తర్వాత షెల్లాక్ అంటారు.
+ దీన్ని పేపర్ సీలింగ్, పెయింట్స్, కాస్మోటిక్స్, వార్నిష్ తయారీలో, గ్రామ్‌ఫోన్ రికార్డ్స్, గుండీల తయారీలో ఉపయోగిస్తారు.
+ ప్రపంచంలో లక్క ఉత్పత్తిలో మొదటి స్థానం ఇండియా (70 శాతం)

**హెచ్ : చీమలు**

ఇవి కూడా సంఘజీవులు. పుట్టుకతో 'చెవిటి జీవులు'

+ వీటి అధ్యయనం : మిర్మికాలజీ
+ ఎర్ర చీమలు ఉత్పత్తి చేసే ఆమ్లం : ఫార్మిక్ ఆమ్లం

**నోట్ :** కీటకాలు తమ జాతి జీవులను గుర్తించడానికి విడుదల చేసే రసాయనాలను ''ఫిరమోన్స్'' అంటారు.

**ఐ :** చెదలు

**జె :** లోకస్ట్ : భారీ సమూహంతో వచ్చి పంటలను నాశనం చేస్తాయి.

**కె. ఎఫిడ్స్ :** మొక్కల రసాలపై ఆధారపడతాయి.

**ఎల్ :** లెపిస్మా : రెక్కలు ఉండవు

**క్రస్టేషియా**

+ ఈ సమూహంలో నీటిలో పెరిగే రొయ్యలు, పీతలు, లోబోస్టర్స్‌ను చేర్చారు. వీటి అధ్యయనం- కార్సినాలజీ రొయ్యల్లో ప్రొటీన్లు, ఎ, డి విటమిన్లు, గ్లైకోజన్ ఉంటాయి.

**అరాక్నిడా**

+ దీనిలో తేళ్లు, సాలె పురుగులు, టిక్స్, మైట్స్‌ను చేర్చారు.
+ తేలు పిల్లలను పెడుతుంది.
+ ఇది తమ జాతి జీవులనే ఆహారంగా తీసుకోవడాన్ని స్వజాతి భక్షణ అంటారు.
+ సాలెపురుగుల అధ్యయనం- ఏరినాలజీ
+ వీటిలో సంపర్కం జరిగిన తర్వాత ఆడ జీవి మగ జీవిని చంపి తింటుంది.
+ టిక్స్, మైట్స్ జంతువులపైన బాహ్యంగా పరాన్న జీవనం చేస్తుంది. (నల్లి, పేను కూడా)
+ పేను శాస్త్రీయ నామం- పెడిక్యులస్ పిధిరస్
+ నల్లి శాస్త్రీయ నామం- సిమెక్స్ లాక్యులారియస్
+ నల్లి ఒక స్వభక్షకి
+ వీటి అధ్యయనం- ఏకరాలజి
+ సార్కోప్టిస్ అనే మైట్ ద్వారా 'స్కేబిస్' అనే చర్మ వ్యాధి కలుగుతుంది.

**నోట్ :** అనిలిడా, ఆర్థ్రోపోడాల మధ్య సంధానకర్త- 'పెరిపేటస్'

విన్నర్స్ పబ్లికేషన్స్ సౌజన్యంతో..

---

**విద్య, ఉద్యోగ సమాచారం**

### సీడీఆర్ఐలో...

సీఎస్ఐఆర్-సెంట్రల్ డ్రగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సీడీఆర్ఐ)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 18
- **పోస్టులు:** సైంటిస్ట్
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఫిబ్రవరి 17
- **వెబ్‌సైట్:** https://cdri.res.in

### ప్రాజెక్ట్ స్టాఫ్...

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ విండ్ ఎనర్జీలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 17
- **పోస్టులు:** ప్రాజెక్ట్ ఇంజినీర్, ప్రాజెక్ట్ కన్సల్టెంట్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్
- **దరఖాస్తు:** వెబ్‌సైట్‌లో
- **చివరితేదీ:** జనవరి 20
- **వెబ్‌సైట్:** https://niwe.res.in

### ఎయిమ్స్‌లో...

గువాహటిలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 77 ప్రొఫెసర్, అడిషనల్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
- **విభాగాలు:** అనాటమీ, బయోకెమిస్ట్రీ, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, పాథాలజీ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జనవరి 19
- **వెబ్‌సైట్:** https://aiimsguwahati.ac.in

పోటీ పరీక్షల ప్రత్యేకం

- కరెంట్ అఫైర్స్, టెట్ : మెథడాలజీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

---

# ఎవరి పాలనలో దిగంబర జైనం ప్రసిద్ధి చెందినది?

పోటీ పరీక్షల ప్రత్యేకం

## తెలంగాణ చరిత్ర

**డిసెంబర్ 31 తరువాయి**

**26. కింది వాక్యల్లో సరైనది గుర్తించండి.**

ఎ. పొదనకు చెందిన భావరి అనే బ్రాహ్మణుడు బౌద్ధ మతాన్ని స్వీకరించిన గాథను తెలిపే గ్రంథం-సుత్తానిపత

బి. దక్షిణాదిలోని అస్మక రాజ్యాన్ని పాలించిన రాజవంశం-ఇక్ష్వాకు వంశం

1. ఎ 2. బి
3. ఎ,బి 4. పైవేవీకావు

**27. శాతవాహనులకు సంబంధించి కింది వాటిలో సరికానిది గుర్తించండి**

1. జైన గ్రంథాల ప్రకారం శాతవాహనుడు ప్రజా తిరుగుబాటులో అంతమయ్యాడు
2. దేశంలో బ్రాహ్మణులకు భూదానాలను ఇచ్చే సంప్రదాయాన్ని శాతవాహనులు ప్రారంభించారు
3. కన్హ నాణేలు మహారాష్ట్రలోని నెవాసలో లభ్యమయ్యాయి
4. శ్రామణుల యోగక్షేమాలు చూడటానికి కన్హ ఒక మహత్తరను నియమించాడు

**28. నానాఘాట్ శాసనం గురించి సరైనది గుర్తించండి.**

1. మొదటి శాతకర్ణి భార్య నాగానిక ఈ శాసనాన్ని వేసింది
2. నాగానిక కుమారుడైన పూర్ణోత్సుంగ, వేదసిరి పాలన కాలంలో ఈ శాసనం వేయించబడింది
3. భాగవత మతానికి చెందిన వాసుదేవ కృష్ణ, సంకర్షణ, అష్టదిక్పాలకుల ప్రస్తావన ఉంది
4. నానాఘాట్ శాసనం ఇంద్రుని ప్రస్తావనతో ప్రారంభమవుతుంది

1. ఎ, బి 2. బి, సి
3. సి, డి 4. పైవన్నీ సరైనవే

**29. కింది వాటిలో నానాఘాట్‌లోని బౌద్ధ గుహలో లభించిన ప్రతిమల్లో లేని వారిని గుర్తించండి.**

1. సిముకుని సోదరుడు కన్హ
2. మొదటి శాతకర్ణి, అతని తండ్రి సిముక
3. యువరాజులు వేదసిరి, కుమార శాతవాహన, హుకు, శాతసిరి
4. నాగానిక, ఆమె తండ్రి త్రనాకైరో

**30. కింది వాటిలో హాలుడి గురించి ప్రస్తావిస్తున్న గ్రంథాలను గుర్తించండి.**

1. హర్షచరిత్ర
2. అభిదాన చింతామణి
3. కామసూత్ర
4. కర్పూర మంజరి

1. ఎ, బి, సి 2. ఎ, బి, డి
3. బి, సి, డి 4. పైవన్నీ సరైనవే

**31. శాతవాహనుల కాలంలో విద్యా కేంద్రాలుగా విలసిల్లిన నాగార్జున కొండ మహావిహారం గురించి సరికానిది గుర్తించండి.**

1. దీన్ని యజ్ఞశ్రీ శాతకర్ణి నిర్మించాడు
2. ఫాహియాన్ ప్రకారం ఇందులో 1500 గదులున్నాయి
3. దీనికి ఆచార్య నాగార్జునుడు శిలా ప్రాకారాలను, గ్రంథాలయాలను నిర్మించాడు
4. ఇది హీనయానానికి చెందిన బౌద్ధ విశ్వవిద్యాలయం

**32. కింది వాక్యాల్లో సరైనది గుర్తించండి.**

ఎ. సంస్కృత భాషను ఆదరించిన శాతవాహన రాజు శాతకర్ణి

బి. తొలినాళ్లలో కొలనుపాక జైనమత కేంద్రంగా ప్రసిద్ధి చెందింది

1. ఎ 2. బి
3. ఎ, బి 4. పైరెండు కావు

**33. ఆచార్య నాగార్జునుడు కింది ఏ శాస్త్రాల్లో నిష్ణాతుడు?**

1. తర్క గణిత, భూగోళ శాస్త్రాలు
2. ఖగోళ, వృక్ష, జంతు శాస్త్రాలు
3. తర్క వేదాంత ఆధ్యాత్మిక శాస్త్రాలు
4. తత్వ, వైద్య, రసాయన శాస్త్రాలు

**34. తెలంగాణలో ధూళికట్ట అనే ప్రదేశం దీనికి ప్రసిద్ధి?**

1. శాతవాహనుల కాలంలో ఇది ఒక ప్రసిద్ధ వర్తక ప్రదేశం
2. క్రీస్తుపూర్వం రెండో శతాబ్దానికి చెందిన ఒక బౌద్ధ స్థూపం ఇక్కడ ఉంది
3. తెలంగాణలోకి గోదావరి నది ఇక్కడ ప్రవేశిస్తుంది
4. ఈ ప్రదేశంలో రాణి రుద్రమను సంహరించారు

**35. మొదటి శాతకర్ణి గురించి కింది వాటిలో సరైనది గుర్తించండి.**

1. మొదటి శాతకర్ణి మాల్వా, విదర్భను జయించాడు
2. మొదటి శాతకర్ణి మరణానంతరం ఇతని భార్య నాగానిక ఇతన్ని కీర్తిస్తూ నానాఘాట్ శాసనం వేసింది
3. పూనా సమీపంలో దొరికిన ఇతని నాణెంపై అశ్వమేధ యాగం చేస్తున్న చిత్రం ఉంది
4. రుద్రదమనుడు వేసిన జునాగఢ్ శాసనం ఇతన్ని దక్షిణా పథాపతి అని కీర్తిస్తుంది

1. ఎ, బి, సి 2. బి, సి, డి
3. ఎ, బి 4. సి, డి

**36. 'పెరిప్లస్ ఆఫ్ ది ఎరిత్రియన్ సీ' గ్రంథం ప్రకారం కింది ఓడరేవులను జతపరచండి.**

| | |
|---|---|
| ఎ. బైరీగజ | 1. కొచ్చిన్ |
| బి. తిండిస్ | 2. బరూచ్ |
| సి. ముజిరిస్ | 3. పాండిచ్చేరి |
| డి. పొడుక | 4. కాలికట్ |

1) ఎ-2, బి-4, సి-1, డి-3
2) ఎ-1, బి-2, సి-3, డి-4
3) ఎ-3, బి-1, సి-2, డి-4
4) ఎ-4, బి-3, సి-2, డి-1

**37. శాతవాహనుల నాణేలకు సంబంధించి సరైనది గుర్తించండి.**

ఎ. కొండాపూర్, నాగార్జున కొండ ప్రాంతాల్లో శాతవాహనుల టంకశాలలు బయటపడ్డాయి

బి. శాతవాహనుల నాణేలపై ద్విభాష శాసనాలు ముద్రించారు

1. ఎ, బి 2. బి, సి
3. ఎ, సి 4. పైవన్నీ సరైనవే

**38. కొండకుందాచార్యుడు రాసిన సారత్రయంలో లేని గ్రంథాన్ని గుర్తించండి.**

1. పంచాస్థి కాయ సార
2. ప్రవచన సార
3. సమర సార 4. అంగుత్తర సార

**39. శాతవాహనుల రోమన్లతో జరిగిన విదేశీ వాణిజ్యం గురించి సమాచారాన్ని ఇస్తున్న గ్రంథాలు ఏవి?**

1. అజ్ఞాత నావికుడు రాసిన పెరిప్లస్ ఆఫ్ ఎరిత్రియన్ సీ
2. టాలమీ రాసిన జియోగ్రఫీ
3. ప్లీనీ రాసిన నేచురల్ హిస్టరీ

1. ఎ, బి 2. ఎ, సి
3. సి, ఎ 4. ఎ, బి, సి

**40. శాతవాహనుల మూలకాలకు సంబంధించి లభిస్తున్న ఆధారాలు అవి అందిస్తున్న వివరాలను జతపరచండి**

| | |
|---|---|
| ఎ. సోమదేవుడి కథ సర్పిత్సాగరం | 1. శాతవాహనుల బ్రాహ్మణులు |
| బి. జీన ప్రభసూరి కల్ప ప్రదీప | 2. శాతవాహనుల శూద్ర |
| సి. జీవ ప్రభసూరి కల్ప ప్రదీప కులానికి చెందినవారు | 3. శాతవాహనుల యక్ష జాతివారు |
| సి. శాసనాలు | 4. శాతవాహనుల నాగజాతి వారు |

1) ఎ- 4, బి-3, సి-2, డి-1 2) ఎ-2, బి-1, సి-4, డి-3
3) ఎ- 3, బి-4, సి-1, డి-2 4) ఎ-1, బి-2, సి-3, డి-4



**41. శ్రీముఖుని గురించి కింది వాటిలో సరైనవి గుర్తించండి.**

ఎ. మహారాష్ట్రలోని పౌనార్ అనే గ్రామంలో కూడా శ్రీముఖుడి నాణేలు లభ్యమయ్యాయి

బి. శ్రీ ముఖుడి నాణేలపై ఏనుగు, ఉజ్జయిని చిహ్నం లభ్యమయ్యింది

సి. కొండాపూర్‌లో ఇతని 7 రాగి నాణేలు, ఒక ప్రొటీన్ నాణేలు లభించాయి

1. బి, సి, డి 2. ఎ, సి, డి
3. ఎ, బి, సి 4. పైవన్నీ సరైనవే

**42. ఆచార్య నాగార్జున శిష్యుడైన ఆర్యదేవుడు రాసిన గ్రంథం కానిది?**

1. రత్నావళి రాజపరి కథ
2. చిత్తశుద్ధి ప్రకరణము
3. మాధ్యమిక బ్రహ్మఘట
4. చతుశ్శతక శాస్త్ర కారిక

**43. శాతవాహనుల కాలంనాటి మత పరిస్థితలకు సంబంధించి సరికానిది గుర్తించండి.**

ఎ. శాతవాహన రాజులు అన్ని మతాలను గౌరవించారు

బి. అశోకుడి 13వ శిలా శాసనంలో ఆంధ్రులు వైదిక మతస్థులని ఉంది

సి. శాతవాహన కాలంలో దిగంబర జైనం ప్రసిద్ధి చెందినది

డి. శాతవాహనుల కాలంలో వైదిక మతం రాజాదరణ పొందింది

1. సి 2. బి
3. ఎ 4. డి

**44. శాతవాహనుల తొలి రాజు సిముకుడిని పురాణాలు వివిధ పేర్లతో ప్రస్తావిస్తున్నాయి. కింది వాటిలో సరికాని జతను గుర్తించండి.**

1. భాగవత పురాణం- శ్రీముఖుడు
2. మత్స్య పురాణం- శిశుక
3. వాయు పురాణం- సింధుక
4. విష్ణు పురాణం- బలి పుచ్ఛక

**45. ఎటువంటి శాసనాధారాలు, నాణేల ఆధారాలు లేకుండా కేవలం పురాణాల్లో మాత్రమే ప్రస్తావించిన శాతవాహన రాజులను గుర్తించండి.**

ఎ. చకోర శాతకర్ణి బి. సుందర శాతకర్ణి
సి. మేఘస్వామి డి. పురంద్ర సేన
ఇ. నేమ కృష్ణ ఎఫ్. మండుక

1. ఎ, బి, సి 2. డి, ఇ, ఎఫ్
3. సి,డి ,ఇ 4. పై వారందరూ

**46. శాతవాహనుల పతనాంతరం దక్కన్ ప్రాంతాన్ని పాలించిన రాజవంశులు, వారి రాజధానులను జతపరచండి.**

| | |
|---|---|
| ఎ. అభిరులు | 1. బనవాసి |
| బి. ఇక్ష్వాకులు | 2. నాసిక్ |
| సి. కురరాజ్యం | 3. కొల్హాపూర్ |
| డి. ఛూటులు | 4. విజయపురి |

1. ఎ-1, బి-2, సి-3, డి-4
2. ఎ-2, బి-4, సి-3, డి-1
3. ఎ-3, బి-2, సి-4, డి-1
4. ఎ-4, బి-3, సి-2, డి-1

**47. శాతవాహనుల కాలంలో పట్టణాలను పాలించిన నిగమ సభలను ప్రస్తావిస్తున్న శాసనం ఏది?**

1. నాగార్జునకొండ శాసనం
2. అద్దంకి శాసనం
3. మ్యాకదోని శాసనం
4. భట్టిప్రోలు శాసనం

**51. శాతవాహనుల కాలంలోని ముఖ్యమైన కులాలు వారి వృత్తులను సరిగ్గా జతపరచండి.**

| | |
|---|---|
| ఎ. వార్థిక | 1. గంపలు, బుట్టలు తయారు చేసేవారు |
| బి. వత్సకార | 2. కుండలు తయారు చేసేవారు |
| సి. తేలిక | 3. వడ్రంగులు |
| డి. కులల | 4. నూనెలు తయారు చేసేవారు |

1) ఎ- 3, బి-1, సి-4, డి-2 2) ఎ-1, బి-2, సి-3, డి-4
3) ఎ- 2, బి-4, సి-3, డి-1 4) ఎ-4, బి-3, సి-2, డి-1

**48. శాతవాహన రాజులు వారి ప్రాముఖ్యతలకు సంబంధించి కింది వాటిని జతపరచండి.**

| | |
|---|---|
| ఎ. కవి రాజు | 1. హాలుడు |
| బి. గొప్పరాజు | 2. చిముకుడు |
| సి. తొలిరాజు | 3. మూడో పులోమావి |
| డి. చివరి రాజు | 4. గౌతమీపుత్ర శాతకర్ణి |

1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-3, బి-1, సి-4, డి-2
3) ఎ-4, బి-3, సి-2, డి-1
4) ఎ-1, బి-4, సి-2, డి-3

**49. జునాగఢ్ (గిర్నార్) శాసనం గురించి కింది వాటిలో సరైనవి గుర్తించండి.**

ఎ. ఇది గుప్తుల కాలంలో నిర్మించిన సుదర్శన తటాకం గురించి ప్రస్తావిస్తుంది

బి. ఇది దేశంలో తొలి సంస్కృత శాసనం

సి. ఇది చంద్రగుప్త మౌర్యుడు, అశోక చక్రవర్తులను ప్రస్తావిస్తుంది

1. ఎ, బి 2. బి, సి
3. సి, డి 4. బి, సి, డి

**50.కింది వాటిలో సరికానిది గుర్తించండి.**

ఎ. నహపాణుడి శాసనాలు నాసిక్, కన్హేరి ప్రాంతాల్లో లభ్యమయ్యాయి

బి. నాసిక్ శాసనంలో గౌతమీపుత్ర శాతకర్ణి క్షహరాట వంశాన్ని నిర్మూలించాడని పేర్కొన్నారు

సి. 'పెరిప్లస్ ఆఫ్ ఎరిత్రియన్ సీ ' గ్రంథంలో నహపాణుడు వాణిజ్య నౌకలను అడ్డుకున్నాడనే ప్రస్తావన ఉంది

డి. అమరావతిలో నహపాణుడి వెండి నాణేలపై గౌతమీపుత్ర శాతకర్ణి పేరు ముద్రించిన నాణేలు బయటడ్డాయి

1. ఎ 2. బి 3. సి 4. డి

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 26.3 | 27.1 | 28.4 | 29.1 |
| 30.1 | 31.4 | 32.3 | 33.4 |
| 34.2 | 35.1 | 36.1 | 37.4 |
| 38.4 | 39.4 | 40.3 | 41.3 |
| 42.1 | 43.2 | 44.1 | 45.4 |
| 46.2 | 47.4 | 48.4 | 49.4 |
| 50.4 | 51.1 | | |

డా.మంతెన రవికుమార్
విషయనిపుణులు
ఆలూర్,నిజామాబాద్

